క్లుప్తంగా

ఆర్బీకేల్లో ఎరువులు



మాట్లాడుతున్న కే.శ్యాంప్రసాద్ రెడ్డి

సత్యవేడు: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్నట్లు వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు కే.శ్యాంప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ కమిటీ సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలపై క్షేత్రస్థాయిలో సలహాలు, సూచనలను అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి, వ్యవసాయ అసిస్టెంట్లు స్వర్ణ, రుద్రయ్య, మదన్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ వేణు మృతి



వేణు (ఫైల్)

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ వేణు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి పట్ల పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఆయన గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

రెండు విడతలుగా పట్టాల పంపిణీ

నాగలాపురం: స్థానిక జగనన్న కాలనీలో మిగిలిన లేఅవుట్‌లో పేదలకు రెండు విడతలుగా పట్టాలు ఇవ్వనున్నట్టు సర్పంచ్ చిన్నదొరై సుధ తెలిపారు. సర్పంచ్ శుక్రవారం స్థానికులతో సమావేశమయ్యారు. అర్హులను గుర్తించి 25వ తేదీన ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శ్యామ్,ఏలుమలై, అర్పుధం, వీఆర్వో నాగభూషణం, కులశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు పూర్తి



రైతులకు పంటల నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న షణ్ముగం

ఏర్పేడు: ఖరీఫ్ సీజన్‌కు మండలంలోని గ్రామాలన్నింటిలో ఈ-క్రాప్ నమోదు పూర్తయినట్లు ఏఓ షణ్ముగం అన్నారు. ఆమందూరులో శుక్రవారం రైతులకు పంటల నమోదు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో 3,690 మంది రైతులకు చెందిన 6,517 ఎకరాల్లో సాగు చేసిన పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ వివరాల తుది జాబితాను ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు తమ పంటల నమోదు ధ్రువీకరణ పత్రాలను ఆర్‌బీకేల్లో తీసుకోవాలని చెప్పారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నాగలాపురం: ఈ నెల 14వ తేదీ నుంచి 20 వరకు శాఖ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్టు గ్రంథాలయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా పుస్తక ప్రదర్శన, ఆరు నుంచి పదో తరగతి బాల బాలికలు వ్యాసరచన, చిత్ర లేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు.

తొట్టంబేడులో..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : తొట్టంబేడు శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14నుంచి నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి హరికృష్ణ తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభం కానున్న ఈ వారోత్సవాల్లో గ్రంథాలయం, పుస్తక ప్రదర్శన, జాతీయ ఉద్యమకారులు, కవి సమ్మేళనం, మహిళా దినోత్సవం వంటి అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో బహుమతులు, ప్రశంసాపత్రాలను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

పంట నమోదుతో రైతులకు ప్రయోజనం



పత్రాలు అందజేస్తున్న ఏవో సురేంద్రరెడ్డి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : ఈ క్రాప్ నమోదుతో రైతులకు అదనపు ప్రయోజనం చేకూరనున్నట్లు మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి వెల్లడించారు. మండలంలోని చిట్టత్తూరు ఆర్‌బీకేలో శుక్రవారం ఆయన రైతులకు ఈ క్రాప్ నమోదు పత్రాలను పంపిణీ చేశారు. ఏవో మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు బ్యాంకుల నుంచి పంట రుణాలు సులభతరంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను ఆశీర్వదించండి



బుచ్చినాయుడుకండ్రిగలో సంక్షేమ డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

బుచ్చినాయుడుకండ్రిగ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పాలనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుచ్చినాయుడుకండ్రిగ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులు, వలంటీర్లు, గృహసారథులతో కలిసి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ భావితరాల వారి బంగారు భవితకు పునాది వేసే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఆయనను మనమందరం కలిసి దీవించాలని కోరారు. బుచ్చినాయుడుకండ్రిగ గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నర ఏళ్లలో రూ.47 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు ఆరణివిద్యానాథరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, ఎంపీపీ సుబ్బులక్ష్మి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, గురునాథం, అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ మునిరాజా, నాయకులు కోటేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, కారణిహరిబాబు, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన స్వర్ణయుగం

సత్యవేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన ఓ స్వర్ణయుగమని వైఎస్సార్ సీపీ సత్యవేడు మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆంబాకం సచివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలు తెలుపుతూ ఏర్పాటుచేసిన బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలను వందశాతం పూర్తి చేశారని తెలిపారు. ప్రస్తుతం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు మళ్లీ ఎక్కువగా కావాలంటే సీఎం జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.24.56 కోట్లు నేరుగా మహిళలు, రైతులకు అందిందన్నారు. అనంతరం మహిళలకు బుక్‌లెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగీత, ఎంపీటీసీ శరవణన్, కనకరాజ్, వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు కే.శ్యాంప్రసాద్ రెడ్డి, యూత్‌వింగ్ అధ్యక్షుడు గోవిందస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్, నోడల్ అధికారి మునిరవికుమార్, పంచాయతీ సెక్రటరీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు జగనన్న భరోసా

నాగలాపురం: భావిత తరాలకు భరోసా కావాలంటే జగనన్న పరిపాలన మళ్లీ కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు తెలిపారు. మండలంలోని బీరకుప్పం సచివాలయంలో శుక్రవారం ఎంపీడీవో పీకేఎం బాబు అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు చిన్నదొరై, ఎంపీపీ సింధూ శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ఎస్.ఎం.సురేష్, స్థానిక సచివాలయ కన్వీనర్ జయంతి, మధురాజు, శ్రీధర్, మాజీ ఎంపీటీసీ కుప్పయ్య, శార్షిల్, సుబ్రమణ్యం, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం మళ్లీ రావాలి

వరదయ్యపాళెం: పేదలకు మంచి చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. సీఎల్ఎన్‌పల్లి సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరిస్తూ ఏర్పాటుచేసిన బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. 99.90శాతం హామీలు అమలు ఇప్పటివరకు అమలు చేశారని, రానున్న 2024 జనవరి నెలలో ఆ ఒక్క శాతం హామీని సైతం అమలు చేస్తారని తెలిపారు. ఆరు వందల హామీలు ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు మాటలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. అనంతరం సీఎల్ఎన్‌పల్లి కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, స్థానిక సర్పంచ్ దుద్దు వేణు, ఎంపీటీసీ ఉషారాణి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, వక్స్ బోర్డు జిల్లా డైరెక్టర్ అబ్దుల్, కార్యదర్శి లతీఫ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి కోసమే

ఏర్పేడు: రాష్ట్రంలో మరింత అభివృద్ధి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంజిమేడులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ముందు జెండా ఆవిష్కరణ చేసి, విధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై చేకూరిన లబ్ధిని గ్రామస్తులకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం రాత్రి గ్రామంలో నిద్రించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమలయ్య, సర్పంచ్ మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, నాయకులు లోకనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి వెంకటాద్రి, మునిరత్నంరెడ్డి, మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని పథకాల కోసం జగనన్న సీఎం కావాలి

పిచ్చాటూరు: రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు రావాలంటే మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు తెలిపారు. కారూరు, అడవికొడియంబేడు గ్రామాల్లో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దారు మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు నారాయణమ్మ, కిరణ్‌కుమార్, అన్నాదురై, ఎంపీటీసీ రమేష్ రాజు, శోభన్, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం సచివాలయ కన్వీనర్ శేఖర్, పార్టీ మండల ఉపాధ్యక్షులు రమేష్ రాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

వరదయ్యపాళెం: స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయుధ పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్ఐ నాగార్జునరెడ్డి సమక్షంలో శాస్త్రోక్తంగా దుర్గాదేవి పూజ చేశారు. ఎమ్మెల్యేను ఎస్ఐ నాగార్జునరెడ్డి, సత్యవేడు సీఐ శివకుమార్ రెడ్డి సత్కరించారు.

త్వరితగతిన భవన నిర్మాణాలు

నారాయణవనం: మండలంలో చేపట్టిన ప్రభుత్వ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ ఆదేశించారు. ఆయన శుక్రవారం కసిమిట్ట సచివాలయ భవనాన్ని పరిశీలించారు. నిర్మాణాలను పూర్తి చేసి డిసెంబర్‌లో ప్రారంభించేలా చూడాలని సూచించారు. మండల పరిషత్ ఏవో గుణశేఖర్, కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

వైభవంగా ప్రదోష పూజలు

నాగలాపురం: మండలంలో సురుటుపల్లిలో వెలసిన పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రదోష పూజలను ఘనంగా నిర్వహించినట్టు ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి తెలిపారు. నందీశ్వర స్వామి, వాల్మీకేశ్వర స్వామికి ఏకకాలంలో పూజలు చేసినట్టు తెలిపారు. అనంతరం స్వామివారిని ఊరేగించారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి



దుస్తులు, పుస్తకాలు అందజేస్తున్న దయాకర్

ఏర్పేడు: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎంఈఓ-2 దయాకర్ అన్నారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాతవీరాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు నూతన దుస్తులు, నోటు పుస్తకాలు, పెన్‌లు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్‌నాథ్‌ను అభినందించారు. కార్యక్రమంలో వే ఫౌండేషన్ అధ్యక్షుడు పైడి అంకయ్య, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి శరత్, ఉపాధ్యాయులు దేవరాజులు, పద్మజ, వెంకటేశ్వర్లు, ఉషారాణి, ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధిలో మొక్కల పెంపకం

పిచ్చాటూరు: ఉపాధి హామీ కింద మొక్కల పెంపకం పనులు చేపట్టాలని డ్వామా పీడీ గంగా భవాని ఆదేశించారు. ఆమె శుక్రవారం క్లస్టర్ ఏపీడీ శోభన్ బాబుతో కలిసి మండలంలోని చవరంబాక్కంలో ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం నింద్ర క్లస్టర్ కార్యాలయంలో 6 మండలాల ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, ఎస్టీ, దివ్యాంగులకు ఉపాధి కల్పించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైనందున పండ్లు, పూల తోటల పెంపకంపై దృష్టి సారించాలన్నారు.

హరిత దీపావళితో పర్యావరణాన్ని కాపాడుదాం

నారాయణవనం: హరిత దీపావళితో పర్యావరణాన్ని రక్షించుకుందామని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం సులోచన తెలిపారు. పాఠశాలలో శుక్రవారం హరిత దీపావళి నిర్వహించారు. విద్యార్థులు మట్టి ప్రమిదలను తయారు చేసి దీపాలు వెలిగించి సరస్వతీ పూజ చేశారు. అనంతరం హరిత దీపావళి నిర్వహించుకోవాలని వీధుల్లో ర్యాలీ చేశారు. సులోచన మాట్లాడుతూ రసాయణాలతో తయారు చేసిన టపాసులు కాల్చకుండా దీపావళిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు సురేష్, జయప్రకాష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం అధికారుల బాధ్యత



బుచ్చినాయుడుకండ్రిగలో ఆర్డీవోకు అర్జీలు ఇస్తున్న అర్జీదారులు

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం బాధ్యత పూర్తిగా అధికారులదేనని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో జవాబుదారీతనం పెంచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. ప్రజల నుంచి 63 అర్జీలు రాగా ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. కాటూరు గ్రామ దళితవాడలో శ్మశానం స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, స్థలం కేటాయించాలని ఎంపీటీసీ రవి కోరారు. కొత్తపాళెం, పార్లపల్లి గ్రామ చెరువులకు తెలుగు గంగ నీటిని అందించడానికి మెయిన్ కాలువకు తూము ఏర్పాటుచేయాలని రైతులు కోరారు. పెద్దపాలేడు గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డుపై కంకర వేసి తారు వేయకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి, సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ్‌కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆదిశేషారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ధనుంజయరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ జయపాల్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు ఆరణివిద్యానాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, గురునాథం, ఎంపీడీవో నరసింహారావు, తహసీల్దారు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాల సేవలో పద్మావతీ అమ్మవారు



నారాయణవనం: పద్మావతీ అమ్మవారు శుక్రవారం సాయంత్రం ఉయ్యాల సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. ఉదయం 7 గంటలకు వెంకటేశ్వరస్వామికి, 8 గంటలకు పద్మావతీ అమ్మవారికి శుక్రవార అభిషేకాలు చేశారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి ఊరేగించారు. ఊంజల్ మండపంలో అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించారు. ఆర్జితం అధికారి భరత్, భద్రతా జమేదార్ రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శ్రీకాళహస్తి: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తిరుపతి రూరల్ ఈఈ వాసురెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సబ్‌స్టేషన్, తీగల మరమ్మతుల కారణంగా ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి రూరల్, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ, ఏర్పేడు, తొట్టంబేడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చెప్పారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కేవీబీపురం: అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మునిలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రతి పంచాయతీకి ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిందన్నారు. సర్పచులు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అనంతరం సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ మూర్తి మునెమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సరస్వతి, మహిళా జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవి, తహసీల్దారు శ్రీదేవి, ఎంపీడీవో రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలు

ఏర్పేడు: మండలంలోని సరస్వతి కండ్రిగలో గు రువారం మృతి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు శంఖునాథరెడ్డికి శుక్రవారం దహన సంస్కారాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనల మేరకు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం

శ్రీకాళహస్తి: ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉందామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రావు పవార్, పగడాల రాజు, లోకేష్‌యాదవ్, ముత్యాల పార్థసారథి, డిష్ ధర్మయ్య, కంచి గురవయ్య, చిర్రి నాగేశ్వరరావు, జబ్బార్, శేఖర్, సాయి పాల్గొన్నారు.



సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు